www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శుక్రవారం
06-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 76

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## ప్రగతి ప్రణాళిక@99 రోజులు!

- ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


5






సంగారెడ్డి, మార్చి 5(సిరి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రత్యక్ష సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# కంచికి చేరని తెల్లాపూర్ ఎ బ్లాక్ కథ!







## సాయి బాబా నగర్ వివాదం
## పోరాట ఫలితాలు ఎవరికి?

- అక్రమార్కులకు బలవుతున్న అసలైన ప్లాట్ ఓనర్లు
- కోర్టు ఉత్తర్వులు వచ్చినా రిజిస్ట్రేషన్లకు అడ్డంకి






3

తెల్లాపూర్‌లోని ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పడిన సాయిబాబా నగర్ లే అవుట్ చుట్టూ దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదాలు కొత్త మలుపు తిరిగాయి. కోర్టు కేసులు, ప్రభుత్వ ఆంక్షలు, హౌస్ కమిటీ నివేదికలు, జీఓలు, ప్రత్యేక మెమోలు.. ఇలా ఎన్నో దశలు దాటి చివరకు కొంత ఊరట లభించినా.. ఇప్పుడు అదే ప్రాంతంలో కొత్త ఆరోపణలు, అనుమానాలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. ఎన్నో కలలతో ఆరంభమైన యాత్ర చివరికి అనేక సందేహాలు, కీలకమలుపులకు ఆలవాలంగా మారిపోయింది. ఎందరో కార్మికుల కలలను చెల్లాచెదురు చేసిన వ్యవహారం కొలిక్కి వచ్చే సమయంలో మరెన్నో అనుమానాలు కలుగుతున్నాయి. దశాబ్దాలుగా పోరాటాలు చేసినా అక్రమార్కుల చెరనుండి మాత్ర విముక్తి భించడం లేదు. కోర్టు తీర్పులను అనుకూలంగా మార్చుకొని అక్రమార్కులు లావాదేవీలు జరుపుతున్నారు.

రామచంద్రపురం, (సిరిన్యూస్)

# గాడిలో పాలన

## ప్రజల్లోకి ప్రజా ప్రతినిధులు, అధికారులు

- నేటి నుంచి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక
- 99 రోజుల్లో ఐదు దశల్లో ప్రణాళిక అమలు
- పది అంశాలపై ప్రధాన దృష్టి
- కార్యక్రమం అమలుపై ప్రభుత్వం దిశానిర్దేశం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- నేడు ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం

6



మెదక్ ప్రతినిధి, మార్చి 05(సిరి న్యూస్) పలు రంగాల్లో కుంటుపడిన పాలనను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ప్రజల ముందుకు వెళ్తుంది. ఇందుకోసం నేటి నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పేరుతో బృహత్తర కార్యక్రమాన్ని చేప డుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శీఘ్రంగా లబ్ధిదారులకు అందజేయడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సామూహిక సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేప ట్టనున్న 99 రోజుల కార్యాచరణ సమవర్ధవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

## ధర్మగురువు.. ఆదిశంకరాచర్య!

- మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి
- వైభవంగా శంకరాచార్య విగ్రహావిష్కరణ
- 108 విగ్రహాలు ఏర్పాటు చేస్తాం ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటన

4

## ప్రశ్నే పురోగతికి సోపానం

- గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవం
- సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు



9



## బలగం సినిమా నటుడు మురళీధర్ గౌడ్ భార్య మృతి

- గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గా పనిచేశారు
- పలువురు నివాళులు
- రామాయంపేటలో అలుముకున్న విషాదఛాయలు
- నేడు అంత్యక్రియలు
- కుమారుడు ఐరేని పృథ్వీరాజ్ గౌడ్ (బాలు) వెల్లడి

2

# ప్రజల ముంగిటకే వైద్య సేవలు

- మీ ఇంటింటికి.. మీ గడప.గడపకు.. వెళ్తా
- ఉచితంగా మందుల పంపిణీ
- లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్)** సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ అన్నారు. 'మీ ఇంటింటికి-మీ గడప గడపకు' కార్యక్రమంలో భాగంగా ఆయన మీనాక్షి - డాక్టర్ మోహన్ నాయక్ దంపతులు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.

### ఉచిత వైద్య శిబిరాలపై అభిప్రాయ సేకరణ:

ఇటీవల నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజల స్పందనను డాక్టర్ మోహన్ నాయక్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా ఎంతో మంది లబ్ధి పొందారని, భవిష్యత్తులో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవా కార్యక్రమాలు హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త మాట్లాడుతూ అందరి సహకారంతో రామాయంపేట ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామాయంపేట పట్టణం అన్నిరంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయిందని, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సహాయ సహకారాలతో తిరిగి రామాయంపేటకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తామని తెలిపారు. ఇందుకు అన్ని పార్టీల సహకారం అన్ని వర్గాల ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.లో

### ప్రజల కోరిక మేరకు మరిన్ని కార్యక్రమాలు:

"ప్రజలు కోరుకున్న విధంగా, ఇంకా ఎలాంటి సామాజిక మరియు వైద్య కార్యక్రమాలు చేపడితే బాగుంటుందనే అంశంపై మీ సలహాలు, అభిప్రాయాలు సేకరించేందుకే నేరుగా మీ ఇంటికి వస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మీనాక్షి-డాక్టర్ మోహన్ నాయక్ దంపతులు ఈ సందర్భంగా ఫ్లెక్సీలను కట్టారు.. మాట్లాడుతూ.. 'సదా మీ సేవలో' ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిలుక స్వామి, పార్టీ నాయకులు పీట్ల ప్రకాష్, కిష్టారెడ్డి తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# బలగం సినిమా నటుడు మురళీధర్ గౌడ్ భార్య మృతి



- గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గా పనిచేశారు
- పలువురు నివాళులు...
- రామాయంపేటలో అలుముకున్న విషాదఛాయలు
- నేడు అంత్యక్రియలు...
- కుమారుడు ఐరేని పృథ్వీరాజ్ గౌడ్ (బాలు) వెల్లడి


**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్ )** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీకి చెందిన మాజీ వార్డు సభ్యురాలు, బలగం సినిమా నటుడు మురళీధర్ గౌడ్ (బలగం నారాయణ) సతీమణి ఐరేని శశికళ మురళీధర్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం కన్నుమూశారు.


గతంలో రామయంపేట పట్టణం గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో వార్డు సభ్యురాలిగా సేవలు అందించిన ఆమె, ఐరేని శశికళ మురళీధర్ గౌడ్ గురుమారం అనారోగ్యంతో మృతి చెందడం స్థానికులను కలచివేసింది. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె కుటుంబ సభ్యులకు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు. గ్రామ ప్రజలకు సేవలందించిన ఆమె మృతి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. శశికళ మృతి పట్ల రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ Asked యాదగిరి, pacs మాజీ చైర్మన్ బాధే చంద్రం, లక్ష్మాపూర్ సర్పంచ్, మండల బిజెపి అధ్యక్షుడు గోళ్ళపల్లి నవీన్ గౌడ్, టీయూడబ్ల్యూజే (ఐజేయు )రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి. శ్రీనివాస శర్మ. రామయంపేట అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పటేరి రాము జిల్లా కోశాధికారి వూడెం దేవరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి. బిజెపి నాయకుడు పబ్బ సత్యంతో పాటు వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు..



నటుడు మురళీధర్ గౌడ్

# కంచికి చేరని తెల్లాపూర్ ఎ బ్లాక్ కథ!





## సాయి బాబా నగర్ వివాదం
## పోరాట ఫలితాలు ఎవరికి?

- అక్రమార్కులకు బలవుతున్న అసలైన ప్లాట్ ఓనర్లు
- కోర్టు ఉత్తర్వులు వచ్చినా రిజిస్ట్రేషన్లకు అడ్డంకి

రామచంద్రపురం, (సిరిన్యూస్): తెల్లాపూర్‌లోని ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పడిన సాయిబాబా నగర్ లే అవుట్ చుట్టూ దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదాలు కొత్త మలుపు తిరిగాయి. కోర్టు కేసులు, ప్రభుత్వ ఆంక్షలు, హౌస్ కమిటీ నివేదికలు, జీఓలు, ప్రత్యేక మెమోలు..ఇలా ఎన్నో దశలు దాటి చివరకు కొంత ఊరట లభించినా... ఇప్పుడు అదే ప్రాంతంలో కొత్త ఆరోపణలు, అనుమానాలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. ఎన్నో కలలతో ఆరంభమైన యాత్ర చివరికి అనేక సందేహాలు, కీలకమలుపులకు ఆలవాలంగా మారిపోయింది. ఎందరో కార్మికుల కలలను చెల్లాచెదురు చేసిన వ్యవహారం కొలిక్కి వచ్చే సమయంలో మరెన్నో అనుమానాలు కలుగుతున్నాయి. దశాబ్దాలుగా పోరాటాలు చేసినా అక్రమార్కుల చెరనుండి మాత్రం విముక్తి లభించడం లేదు. కోర్టు తీర్పులను అనుకూలంగా మార్చుకొని అక్రమార్కులు లావాదేవీలు జరుపుతున్నారు.

### 1980లో ఆరంభమైన కలల యాత్ర

1980లో నారాయణరావు ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ స్థాపించబడింది. సుమారు 5 వేల పారిశ్రామిక కార్మికులకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో తెల్లాపూర్, కొల్లూరు, పటాన్‌చెరువు, అమీన్‌పూర్ ప్రాంతాల్లో సుమారు 1,286 ఎకరాల భూమి సేకరించబడింది. కానీ భూముల్లో అసైన్ అంశాలు, ప్రభుత్వ కేటాయింపులు, డబుల్ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు వంటి సమస్యలు తలెత్తడంతో వివాదాలు మొదలయ్యాయి. కోర్టుల్లో సంవత్సరాల తరబడి కేసులు నడిచాయి.

### హౌస్ కమిటీ నివేదిక – జీఓ 1077 ప్రభావం


1999లో హౌస్ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా 2007లో ప్రభుత్వం జీఓ ఎంఎస్ నం.1077 జారీ చేసి కొన్ని కేటగిరీల భూముల రెగ్యులరైజేషన్‌ను తిరస్కరించింది. దీంతో ప్లాట్ ఓనర్లు తీవ్ర అనిశ్చితిలోకి వెళ్లారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.

### కోర్టు తీర్పులు.. ఎ బ్లాక్ కు ఊరట..

2014, 2023లో కోర్టులు కొన్ని ప్రైవేట్ పట్టా భూముల విషయంలో ప్లాట్ ఓనర్లకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయి. ముఖ్యంగా తెల్లాపూర్ సర్వే నం.324లోని ఎ బ్లాక్‌పై ఉన్న అడ్డంకులు 2014 ఉత్తర్వులతో తొలగాయి. అయితే కోర్టు ఉత్తర్వులు వచ్చినప్పటికీ ప్రభుత్వ స్థాయిలో రిజిస్ట్రేషన్లు పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. దీంతో ప్లాట్ ఓనర్లు మళ్లీ ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది.

### కేసీఆర్ స్పెషల్ మెమో.. 30 ఎకరాలకు గ్రీన్ సిగ్నల్

2022 నవంబర్ 20న బీహెచ్ఈఎల్ యూనియన్ నాయకుడు ఎల్లయ్య వినతిపత్రం మేరకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ప్రత్యేక మెమో జారీ చేయించి ఎ బ్లాక్‌లోని 30 ఎకరాల భూమిని ప్రైవేట్ భూమిగా పరిగణిస్తూ హక్కులు స్పష్టం చేశారు. దీంతో ఆ 30 ఎకరాల పరిధిలోని ప్లాట్ ఓనర్లకు చట్టపరమైన ఊరట లభించింది. దశాబ్దాల పోరాటానికి ఇది ఒక ముఖ్యమైన మలుపుగా భావించారు.




### ఇప్పుడు కొత్త ఆరోపణలు...


ఈ తతంగం అంతా జరిగినప్పటికీ ఇప్పుడు అదే ప్రాంతంలో కొత్త అనుమానాలు తలెత్తుతున్నాయి. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అసలు ప్లాట్ ఓనర్లకు తెలియకుండా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులపై స్పష్టత లేకుండా నిర్మాణాలు ప్రారంభమవుతున్నాయన్న సందేహాలు కలుగుతున్నాయి. కోర్టు తీర్పులను తమకు అనుకూలంగా చూపిస్తూ లావాదేవీలు జరుపుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో అసలైన ప్లాట్ ఓనర్లు మళ్లీ ఆందోళన చెందుతున్నారు. "మా పోరాట ఫలితాలు ఎవరికో లాభం చేకూర్చకూడదు" అంటూ ప్రశ్నిస్తున్నారు.

### ప్రశ్నలు మిగిలే ఉన్నాయి...

ఈ వ్యవహారంలో అనేక ప్రశ్నలు మిగిలి ఉన్నాయని తెలుస్తోంది. 30 ఎకరాలకు మాత్రమే హక్కులు స్పష్టమైతే, మిగతా భూముల పరిస్థితి ఏమిటి? అసైన్ భూములపై జరిగిన లావాదేవీల బాధ్యత ఎవరిది?, అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటారా?..అసలైన ప్లాట్ ఓనర్లకు పూర్తి రక్షణ కల్పిస్తారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. దశాబ్దాల పోరాటంతో కొంత న్యాయం సాధించిన తెల్లాపూర్ ఎ బ్లాక్ కథ... ఇప్పుడు మరోసారి కీలక దశలో నిలిచింది. అయితే ప్లాట్ ఓనర్ల హక్కులు కాపాడబడతాయా? లేక అక్రమార్కుల ఆట కొనసాగుతుందా? అనేది వేచిచూడాల్సిన ప్రశ్న.

(మరిన్ని వివరాలు త్వరలో...)







# ధర్మగురువు ..ఆదిశంకరాచార్య!

- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి
- వైభవంగా శంకరాచార్య విగ్రహావిష్కరణ
- 108 విగ్రహాలు ఏర్పాటు చేస్తాం ట్రస్ట్ చైర్మన్
- అల్లాడి వీరేశం ప్రకటన





**ఝరాసంగం, మార్చ్ 5{సిరిన్యూస్}** అహం బ్రహ్మాస్మి, అయమాత్మా బ్రహ్మ, తత్త్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ అనే నాలుగు వేద మహావాక్యాలను ప్రపంచానికి తెలియజేసి భారతీయ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసిన గొప్ప సద్గురువు ఆదిశంకరాచార్యులు అని అని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. గురువారం ఆలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి విగ్రహావిష్కరణను మాతృశ్రీ అనసూయ మాత చేతుల మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అంతకుముందు శంకరాచార్యుల విగ్రహాన్ని బర్దిపూర్ మాడ వీధుల్లో ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. గణపతి పూజ, మహా మృత్యుంజయ యజ్ఞం, దత్త యజ్ఞం, పూర్ణాహుతి అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో జగద్గురు ఆది శంకరాచార్యులుశంకరాచార్యుల విగ్రహాన్ని వైభవంగా ఆవిష్కరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాల దేవాలయ కమిటీలు సహకరిస్తే లేదా దత్తగిరి చారిటబుల్ ట్రస్టును సంప్రదిస్తే, అక్కడ శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తామని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. అల్లాడి వీరేశం భక్తి సేవలను గుర్తించి రంబాపురి జగద్గురువులు దాన విశారద అనే బిరుదులు అందించారు. అదేవిధంగా జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉజ్వల రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తడూల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య,విశ్వ మానవ ధర్మ ప్రచార పరిషిత్ సభ్యులు నీల వెంకటేశం, పునీత్ దీక్షిత్, నర్సింగ్ రావు, రాజు పాటిల్, , ప్రసాద్, సాయి రెడ్డి విట్టల్ రెడ్డి, బెజగం రాజయ్య, రాజేశ్వర్ సెట్, పాల్గొన్నారు. ఉత్సవాలు వీక్షించేందుకు జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణ ఖేడ్, వికారాబాద్, బీదర్, సదాశివపేట్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు.



# అల్లాడి వీరేశంకు " దాన విశారద "బిరుదు

- ప్రకటించిన రంభపురి జగద్గురు
- -అందించిన పీఠాధిపతులు

ఝరాసంగం, మార్చ్ 5 {సిరిన్యూస్} ప్రముఖ వ్యాపారవేత, దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త కు భక్తి సేవలను గుర్తించి కర్ణాటక రంభపురి వీరసింహాసన మహాసమస్థాన పీఠం జగద్గురు. శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న రేణుకా వీరసోమేశ్వర శివాచార్య స్వామీజీ దానవీషారద అనే బిరుదును ప్రకటించారు. వారి తరఫున తడోల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య స్వామీజీ పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. "దాన విశారద " అనే బిరుదును ధార్మిక, విద్యా వైద్యం, ఆశ్రమాలు, దేవాలయాలు,విద్యాసంస్థల నిర్మాణం పేదలకు సహాయం చేసే వారిని గుర్తించి ఈ బిరుదులు ఇస్తారని జగద్గురు పీఠం రాజేశ్వర శివాచార స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.







# ప్రగతి ప్రణాళిక@99 రోజులు!

- **ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
- **★ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, మార్చి 5(సిరి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రత్యక్ష సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి దిశానిర్దేశంచేసారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్ధవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు.

## పది అంశాలపై ప్రత్యేక కార్యాచరణ..

***ఈనెల 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.***

1) మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి-పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి ముక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.



2)ఏప్రిల్ 6నుండి ఏప్రిల్ 11, వరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

3) ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు పోలీస్ శాఖ , రవాణా శాఖల ఆధ్వర్యంలో రహదారి నియమాలపై అవగాహన, ప్రమాద స్థలాల గుర్తింపు, విద్యార్థుల్లో రహదారి, రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్-సీట్బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపడతారు.

4) ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ పథకాల అమలు అంశంపై ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, హాస్టళ్లలో పరిశుభ్రత, గృహపథకాల పురోగతిపై పర్యవేక్షణ చేస్తారు. లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

5)ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల రక్షణ - మత్తు పదార్థాలకు నిరాకరణ , పిల్లల భద్రతపై అవగాహన, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై కార్యక్రమాలు, సహాయ కేంద్రాల ప్రచారం, పాఠశాలల్లో వ్యతిరేక కమిటీలు ఏర్పరచడం, ఏర్పాటు , అవగాహన కార్యక్రమాల చేపట్టాలి .

6)మే 4 నుండి మే 9 వరకు రైతులు వ్యవసాయం అంశంపై రైతులకు పంట సూచనలు, బీమా-సహాయ పథకాల వివరణ, మట్టి విశ్లేషణ, సాగునీటి-విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కార చర్యలు చేపడతారు.ఎరువులు, విత్తనాల లభ్యత, పొగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

7) మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థులు హాజరు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, వసతి పాఠశాలలో శుభ్రత, పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

8) మే 18 నుండి మే 23 వరకు యువత , క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, యోగా, ఉపాధి మేళా, కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

9) మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పోషణ అవగాహన, బాల్య వివాహాలను నిరోధించడం ,మహిళల భద్రత, వృద్ధులకు వేగవంతమైన సేవల వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

10) జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై ప్లాస్టిక్ నిషేధం, మొక్కల సంరక్షణ, వన మహోత్సవ ఏర్పాట్లు, పర్యావరణ అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో పోటీలు నిర్వహిస్తారు.

99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6 న మెదక్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , జిల్లా వ్యవసాయాధికారి డా' శివప్రసాద్ , డీఆర్డీఓ జ్యోతి ,డీడబ్ల్యూఓ లలితకుమారి , జిల్లా వైద్యాధికారి డా' వసంతరావు , హౌసింగ్ పీడీ చలపతిరావు , మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు ,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.





# గాడిలో పాలన

- ప్రజల్లోకి ప్రజా ప్రతినిధులు, అధికారులు
- నేటి నుంచి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక
- 99 రోజుల్లో ఐదు దశల్లో ప్రణాళిక అమలు
- పది అంశాలపై ప్రధాన దృష్టి
- కార్యక్రమం అమలుపై ప్రభుత్వం దిశానిర్దేశం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- నేడు ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం





**మెదక్ ప్రతినిధి, మార్చి 05(సిరి న్యూస్)** పలు రంగాల్లో కుంటుపడిన పాలనను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ప్రజల ముందుకు వెళ్తుంది. ఇందుకోసం నేటి నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పేరుతో బృహత్తర కార్యక్రమాన్ని చేప డుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శీఘ్రంగా లబ్ధిదారులకు అందజేయడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సామూహిక సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేప ట్టనున్న 99 రోజుల కార్యాచరణ సమవర్ధవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ మెంచు నగేష్ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషన ర్లతో గురువారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, చెత్త తొలగింపు, ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్యం, ఏప్రిల్ 13నుంచి 18 వరకు సురక్షి తంగా చేరుకోండి కార్యక్రమం, రోడ్డు భద్రత పై అవ గాహన, ఏప్రిల్ 25 నుంచి 26 వరకు సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తదితర వివిధ కార్యక్ష మాలు జూన్ 12 వరకు కొనసాగుతాయని ఆమె తెలిపారు ప్రజాపాలన-ప్రగతి 'ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు, ఇతర శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఐదు దశల్లో నిర్వహించే కార్యక్రమం అమల్లో అధికారులు ఉదాసీ నత కనబరిస్తే తీవ్రచర్యలు ఉంటాయని హెచ్చరించారు.. కలెక్టర్లు, ఎస్పీలను కూడా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమం అమలు కోసం ప్రత్యేక యాప్ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సర్కార్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులను పూర్తిస్థాయిలో భాగస్వా ములను చేస్తోంది. ఇందులో భాగంగా అధి కారులు గ్రామ, మండల, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 2న జిల్లావ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహిస్తారు. అలాగే ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం, మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభలు నిర్వ హించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి. సంక్షేమ పథకాలను వివరిస్తారు. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులకు గ్రామ సభల్లోనే వారికి లబ్ధి చేకూర్చే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథ కాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నారు. అలాగే విద్య, వైద్యంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించనున్నారు. ప్రతి ప్రభుత్వ పథకా నికి లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నైజేషన్) ప్రక్రియను చేపడతారు. తద్వారా అర్హులకే సంక్షేమ పథకాలు అందు తాయి. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పిస్తారు. అలాగే విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించా లని నిర్ణయించారు.




## వీటిపై ఫోకస్

'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో 10 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, సంక్షేమం, విద్య, అరైవ్... అలైవ్, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట. రైతు సంక్షేమం, వ్యవసాయం, మహిళలు, యువత, క్రీడలు, పర్యావరణం వంటి అంశాలపై ఫోకస్ పెడతారు.

## నేడు మెదక్ లో ఉమ్మడి జిల్లా సమావేశం

30 రోజుల్లో 5 దశల్లో నిర్వహించే 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలుపై రేపు (శుక్రవారం) ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర్ రాజనరసింహ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగ నుంది. ఈలోగా జిల్లా స్థాయిలో సన్నా హక సమావేశాలు నిర్వహించుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం దీనిపై సన్నాహక సమావేశం నిర్వహిం చారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయి భాగస్వా ములుగా చేస్తున్నారు. ఈ మేరకు వార్డు సభ్యులు, సర్పంచ్లు, చైర్మన్ల తోపాటు ఇతర ప్రజా ప్రతినిధులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వీరు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి తెలుపుతూ ఒక బుక్లెట్ అందిస్తారు.

## అధికారులకు టార్గెట్లు

ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం.. దీని అమలు విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ముందస్తు హెచ్చరిక చేసింది. అధికారులు నిర్ల క్ష్యంగా ఉంటే సంబంధిత జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలను కూడా బాధ్యులుగా చేసి సస్పెండ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగానే హెచ్చరించారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్ను అరికట్టే విషయంలో కలె క్టర్లు, ఎస్పీలు బాధ్యతలు తీసుకోవాలన్నారు. దీన్ని బట్టి ఈ కార్యక్రమ అమలు విషయంలో ప్రభుత్వం ఎంత పట్టుదలుగా ఉందో అర్ధమవుతోంది.



# ఘనంగా మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

- **ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, మార్చి 5 (సిరి న్యూస్):** టీఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగినుల కోసం వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులతో కలసి కలెక్టర్ క్యారం, చెస్ వంటి క్రీడలను ఆడి అందరిని ప్రోత్సహించారు. మహిళలలో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందించేందుకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినుల కోసం షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, క్యారం, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజ కుమారి, సుధామణి సమన్వయంతో కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. క్రీడల్లో విజేతలైన మహిళా ఉద్యోగినులకు అభినందనలు తెలుపుతూ నిర్వాహకులు ఈనెల 9న బహుమతులు అందజేస్తారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు,సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి టీఎన్జీవోస్ సంఘం అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, హెచ్ డబ్ల్యూఓ రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బలరాం ప్రమోద్, సుధారాణి, నాగమణి, పద్మ, నర్సింలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ రెడ్డి, కృష్ణ, షకీల్ విజయ్ కుమార్, రమేష్, నాగేశ్వరరావు, జగన్, వెంకట్ , సాయి నాల్గవ తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు షరీఫ్, నాగరాజు మరియు వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన జిజిహెచ్ నిర్మాణం

- **స్పోర్ట్స్ వసతుల అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**సంగారెడ్డి, మార్చి 5(సిరి న్యూస్):** జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో నిర్మించబడుతున్న 273 కోట్ల విలువైన నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుపత్రి నిర్మాణ పనులు , మెడికల్ కళాశాల లో స్పోర్ట్స్ పనులను సమీక్షిస్తూ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పాత భవనం లోఉన్న వంద పడకలను , టీ-హబ్బు ను రిలొకేట్ చేసి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు . అనంతరం మెడికల్ కళాశాలలో జరుగుతున్న క్రీడా అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించా రు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం జరుగుతున్న ఈ స్పోర్ట్స్ సదుపాయాలను మూడు నెలల్లోపు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల శారీరకాభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు, క్రీడా ప్రతిభ పెంపొందించడానికి ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జి జి హెచ్ లోని యూడీఐడి వార్డు ను కేన్సర్ డే కేర్ సెంటర్ ను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు . జిల్లాలో వైద్య సేవల స్థాయిని మరింత ఉన్నతంగా తీసుకెళ్లేందుకు విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించాలని వైద్యాధికారులకు కలెక్టర్



సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ, నిర్ణీత కాలానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# నందిని వివాహానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



- ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- రంగ రాజా కిషన్, చింతల స్వామి, అమర్సేనారెడ్డి వెల్లడి

**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్)** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచన మేరకు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి, రంగరాజ కిషన్,రావిపల్లి రవీందర్ రెడ్డి తెలిపారు.గురువారం కల్వకుంట గ్రామానికి చెందిన ఎన్నె రజిత లక్ష్మణ్ దంపతుల కుమార్తె నందిని వివాహం కల్వకుంట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హాజరై 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పథకాలను అర్హులైన వారికి అందజేయడంతో పాటు, ఆపద సమయంలో ఉన్నవారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బ్యాగరి రాజేష్,Algorithm పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రంగ శేఖర్,బురాని లక్ష్మీ నర్సింలు, బొడిగె ఎల్లం, ఎన్నె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి డబ్బులు ఇవ్వలేదనే మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**మనోహరాబాద్, మార్చి 5. సిరి న్యూస్.** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం గ్రామ సర్పంచ్ వినోద భర్త మహేందర్ దగ్గర శివంపేట మండలం గంగయ్య పల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ చిట్టి వేశాడు. చిట్టి ఎత్తుకున్నాక మరో 50 వేల రూపాయలు నాలుగు నెలల నుండి మహేందర్ ఇవ్వడం లేదని, చిట్టి డబ్బులు అడుగుతే బెదిరింపులకు గురిచేస్తున్నాడని మనస్థాపానికి చెందిన శ్రీశైలం యాదవ్ సూసైడ్ నోట్ రాసి తన వ్యవసాయ పొలం దగ్గర చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్ లో శ్రీశైలం యాదవ్ రాసిన వివరాలిలా ఉన్నాయి. చిట్టి అయిపోయి నాలుగు నెలలు అవుతున్న 50 వేల రూపాయలు మహేందర్ ఇవ్వడం లేదు. నా ఆరోగ్యం బాగాలేదు చిట్టి డబ్బులు ఇవ్వమని ఇంటికి వెళ్లి ప్రాధేయపడ్డ కనికరించకుండా నాలుగు నెలల నుండి ఇబ్బందికి గురి చేస్తున్నాడు . జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్లో రాశాడు. గురువారం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అందరూ కలిసి పోతారం గ్రామ సర్పంచ్ ఇంటిని ముట్టడించారు. చిట్టి డబ్బులు ఇవ్వకనే ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని ఇంటిముందు ఆందోళనకు దిగిన గ్రామస్తులు. చేసిన తప్పును సరిదిద్దుకొని సర్పంచ్ భర్త మహేందర్ ఆందోళన కారులతో ఒక ఒప్పందం కొలుచుకున్నాడు. తాను చేసిన తప్పు వల్ల ఓ నిండు ప్రాణం బలయినందుకు అందుకుగాను ఆరు లక్షలు ఇస్తానని ఒప్పుకున్నాడు. మొదటగా లక్ష రూపాయలు అందజేశాడు. మరో ఐదు లక్షల ను నెలనెలా ఒక లక్ష రూపాయల చొప్పున ఇస్తామని లిఖితపూర్వకంగా పాండు రాసి ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.



ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఇలాంటి చిట్టిలు వేయించుకొని పలువురికి డబ్బులు ఎగవేసి ఇబ్బందులు చేసే వారు మండలంలో కొంతమంది ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు దృష్టి సాధించి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# మేళ్లచెరువు శుభ్రతకు అందరి చేతులు కలిసాయి



- కాలుష్యానికి చెక్ పెట్టేందుకు శ్రమదానం

**రామచంద్రపురం(సిరి న్యూస్05):** తెల్లాపూర్‌లోని మేళ్లచెరువును పరిశుభ్రంగా ఉంచి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గురువారం స్థానికులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సామూహిక శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీలకతీతంగా అందరూ ఒకే వేదికపైకి వచ్చి చెరువు శుభ్రత కోసం ముందుకు రావడం విశేషంగా నిలిచింది. జిహెచ్ఎంసీ అధికారులు, గేటెడ్ కమ్యూనిటీ తేనా గ్రీన్ ఆర్మీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్తుల సహకారంతో చెరువులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర కాలుష్యాన్ని తొలగించే పనులు ప్రారంభించారు. చెరువును లోతుగా శుభ్రపరచేందుకు హిటాచి, జేసీబీ యంత్రాలను వినియోగిస్తూ పనులు చేపట్టారు. చెరువులు గ్రామ పర్యావరణానికి ప్రాణాధారం అని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మేళ్లచెరువును పూర్తిగా శుభ్రపరచి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సంరక్షించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ రామస్వామి, ఏఈ సంతోషిణి, తేనా అధ్యక్షుడు రమణ మరియు వారి బృందం, పిఏసిఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ సాగునీటి సంఘం చైర్మన్ వడ్డే నరసింహ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీపీ ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు మల్లారెడ్డి, యాదయ్య, మల్లేష్ యాదవ్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# సౌర విద్యుత్ ను ఏర్పాటు చేసుకోవాలి

- విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ మార్చి05(సిరిన్యూస్)** ప్రతి ఒక్కరు సౌర విద్యుత్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో పి ,యం సూర్యఘర్ ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రధానమంత్రి సూర్య గార్ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించి పథకం యొక్క ప్రయోజనాలను ఎలా పెంపొందించాలో మార్గనిర్దేశనం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి



**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్ )**రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో ఐదు బోరుబావులు తవ్వించినట్లు పేర్కొన్నారు. గురువారం నాడు ఆ బోరు బావులకు మోటార్లు బిగించి గ్రామస్తులకు నీటి సరఫరా ప్రారంభించినట్లు తెలిపారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గ్రామ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ తరఫున నిరంతరం చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ NM ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం




**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదే మమత చంద్రం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ కింది తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు స్వయంపాలన దినోత్సవం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ బాధ్యతలను స్వీకరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ అభినందించారు.



# ప్రశ్నే పురోగతికి సోపానం



- గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవం
- సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు

**పటాన్ చెరు, మార్చి,5, (సిరి న్యూస్) :** ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని-హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం (సీసీఎంబీ) పూర్వ డైరెక్టర్ సీహెచ్. మోహన్ రావు అన్నారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసం చేశారు. సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశం అపారమైన జ్ఞానం, ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, వాస్తవ ప్రపంచ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో విఫలమవుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. పరిశీలన, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలను విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. దేశం యొక్క శాస్త్రీయ వృద్ధికి అర్థవంతంగా దోహద పడటానికి పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్ లు, డాక్టోరల్ అధ్యయనాల ను చురుకుగా చేపట్టాలని డాక్టర్ మోహన్ రావు హితవు పలికారు. 'సైన్స్ లో భారతీయ మహిళలు -వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం' అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, దేశ శాస్త్రీయ పురోగతిని రూపొందించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించిన మార్గదర్శక భారతీయ మహిళా శాస్త్రవేత్తల విశేష కృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. వృక్ష భారత దేశంలో వాతావరణం, వాతావరణ పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన అన్నా మణి వంటి విశిష్ట మహిళా శాస్త్రవేత్తలకు ఈ వేడుకలలో నివాళులర్పించారు. తొలుత, ప్రొఫెసర్ మోహన్ రావు గీతం లోని ప్రతిష్టాత్మక మూర్తి ల్యాబ్ (అనువాద చొరవల పై బహుళ విభాగ పరిశోధనా విభాగం)ను సందర్శించారు. సహకార పరిశోధన ద్వారా ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించే క్రాస్-డిసిప్లినరీ థింక్ ట్యాంక్ గా పని చేయడం దీని లక్ష్యం. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్ రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీ ని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, డాక్టర్ బి.వి.ఆర్.టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్, సెయింట్ జోసెఫ్, స్ఫూర్తి, ప్రగతి డిగ్రీ కళాశాలల నుంచి 500 మంది డిగ్రీ విద్యార్థులు ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశపు మార్గదర్శక మహిళా శాస్త్రవేత్తల వారసత్వాన్ని ప్రతిబింబించడానికి, అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం యొక్క దార్శనికత కు దోహదపడటాని కి, వారి నిబద్ధతను పురుద్ఘాటించడానికి ఈ వేడుకలు విద్యార్థులకు ఒక శక్తివంతమైన వేదికను అందించాయి. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ముఖ్యం




**పెద్ద శంకరం పేట, మార్చి 5 (సిరి న్యూస్) :** ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ అన్నారు. అలాగే రోబో టెక్నాలజీపై కూడా అవగాహన ఎంతో అవసరమని ఆమె అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట పట్టణం లో ఉన్న శ్రీసాయి చైతన్య హైస్కూల్లో నిర్వహించిన రోబోటిక్స్ ఇన్నోవేషన్-సైన్స్ అండ్ టెక్నాలజీపై విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక కాలంలో విద్యార్థులలో కొత్త ఆలోచనలు, పరిశోధనా ధృక్పథాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు చేపడుతున్న ఆవిష్కరణలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అల్లదుర్గం సీ ఐ రేణుకా రెడ్డి, పెద్ద శంకరం పేట ఎంఈఓ వెన్ను శేఖర్. రిటైర్డు ఎంఈఓ డీ. వెంకటేశం, స్కూల్ కరెస్పాండెంట్లు గంగాధర్ గౌడ్, భూమేశ్వర్ గౌడ్, ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్, శ్రీకర్ గౌడ్, సంస్కార్ స్కూల్ ప్రిన్సిపాల్ సీతారం పంతులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు తువ్వేసిన వ్యక్తిపై కేసు నమోదు



**తూప్రాన్ మార్చ్ 5 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎస్సి కాలనీలో గురువారం రోజు చిట్టిమిల్ల బాలూ ఇంటి సమీపంలో ఉన్న మున్సిపల్ సీసీ రోడును అనుమతి లేకుండా తువ్వేసినందుకు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం చిట్టిమిల్ల బాలూ అనుమతి లేకుండా ఇప్పటికే అంతర్గత రహదారికి అనుసంధానంగా ఉన్న సీసీ రోడ్డును తువ్వేసి నష్టం కలిగించినట్లు పేర్కొన్నారు ఈ రహదారి ప్రజల రాకపోకలకు అత్యంత ముఖ్యమైనదిగా ఉండగా దానిని ధ్వంసం చేయడం వల్ల స్థానిక ప్రజలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి అదేవిధంగా ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించడంతో పాటు ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించినట్లుగా అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు కోరారు ప్రజలు ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు సహకరించాలని ఏవైనా పనులు చేపట్టే ముందు మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక
# విజయవంతం చేయాలి

- రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా పిలుపునిచ్చారు. గురువారం రామాయంపేటలో మీడియాతో మాట్లాడిన ఆమె, మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సక్రియంగా పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ కార్యక్రమానికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు విజ్ఞప్తి చేశారు.


# రేషన్ బియ్యం పట్టివేత



**తూప్రాన్ మార్చ్ 5 సిరి న్యూస్** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా రవాణా చేస్తున్న 360 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గురువారం రోజు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించగా హైదరాబాద్ వైపు నుండి కామారెడ్డి వైపు వెళ్తున్న లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించి సరైన అనుమతులు పత్రాలు లేకుండా ఇతర ప్రాంతానికి తరలిస్తున్నట్లు గుర్తించి లారీ డ్రైవర్ నగేష్ సంబంధిత యజమాని భాస్కర్ పై సివిల్ సప్లై అధికారులు ఆర్ఐ నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు సుమారు 360 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని లారిని సీజ్ చేశారు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు..

# కన్నుల పండుగగా కడప ప్రతిష్ఠాపన మహోత్సవం

▪ పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి
▪ పెద్ద ఎత్తున హాజరైన గ్రామ పెద్దలు




**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్ )** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధి లోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో కడప ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. గురువారం నాడుగ్రామస్తులు అందరూ ఐక్యంగా భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా నిర్వహించిన ఈ కడప ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.గురు వారం ఉదయం 9:42 గంటలకు శుభ ముహూర్తంలో వేద పండితుల మంత్రోచ్చార ణల నడుమ ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి ఆలయ కడప ప్రతిష్ఠాపన కార్యక్ర మాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభా నికి ముందు ఆలయ ప్రాంగణంలో కలశ పూజలు, గణపతి పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హారతులు ఇచ్చి దేవతకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దేవతను భక్తి శ్రద్ధలతో ప్రార్థిస్తూ గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని కోరుకున్నారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యి భక్తులకు దర్శనాలు కల్పించేలా దేవత ఆశీస్సులు ఉంటాయని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి ఆలయ నిర్మాణానికి తోడ్పడుతు న్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్ర మంలో పాల్గొన్న భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి పూజలు నిర్వహించి దేవత ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కడప ప్రతి ష్ఠాపన మహోత్సవంలో వెంకటాపూర్ (ఆర్) గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరె డ్డితో పాటు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు, ఆలయానికి విరాళాలు ఇచ్చిన దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# దుండగులను గుర్తించి శిక్షించాలి



**తూప్రాన్ మార్చ్ 5 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధి 2వ వార్డు తాతపాపన్ పల్లి లో మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడి ని నిరసిస్తూ గురువారం రోజు తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది అక్కడ జరిగిన దాడిని పరి శీలన చేసి ఒక పథకం ప్రకారం మహాత్మా గాంధీ విగ్రహాలపై దాడులు జరుగుతు న్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు దాడి జరిపిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు వెంటనే విచారణ చేపట్టి దుండగులను పట్టుకొని చట్టప రమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ 2 జ్యోతి కి మహాత్మా గాంధీ విగ్రహం పై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేసిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు రవీందర్ గుప్త ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు బుక్క అశోక్ పల్లెర్ల బాలేష్ గుప్తా పెద్దిగారి నగేష్ గుప్త దేవత శ్రావణ్ కుమార్ బుక్క విజయ్ కుమార్ నేతి సాగర్ ఉప్పల శ్రీకాంత్ పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సంఘ సేవకుడు రాజిరెడ్డి



**రామాయంపేట, మార్చి 5 (సిరి న్యూస్ )** రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన నడిపోల్ల రేఖయ్య ఇటీవల ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్ వెంక టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి మృతుని కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఇలాంటి కష్ట సమయంలో సమాజం అంతా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆయన తెలిపారు. గ్రామస్తులు కూడా మృతుని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్య క్రమంలో మల్లేశం, నరేష్, ఎల్లయ్య, యాదయ్య, నాగమల్లయ్య, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామీజీ పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు
# ప్రత్యేక హారతులు ప్రత్యేక పూజలు



**శివంపేట్ మార్చ్ 5 ( సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకు మార్ గౌడ్, ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజ్ జన్మదినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ప్రత్యేక పూజలు, స్వామీజీ పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు, ప్రత్యేక హారతులు వేద పండితుల చేత ప్రత్యేక పూజలు జరిపించారు.ఇట్టి కార్యక్రమానికి భక్త జనులందరూ హాజరై స్వామీజీ ఆశీస్సులు పొందారు. వచ్చిన భక్తులకు ఆధ్యాత్మిక ఆనం దాన్నిఅనుభవించారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద విస్తరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని రమాదేవి శివకు మార్ గౌడ్, గురు పీఠం ట్రస్ట్ సభ్యులు సూర్య కుమార్ గౌడ్ ఉమారాణి, రాజ్యం బిక్షపతి మంజుల, జిన్నారం పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ స్వరాజ్యలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బా రమేష్ గుప్తా, స్థానిక సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, శివంపేట సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ప్రముఖ సంఘ సేవకు బండారి గంగాధర్ గంగాధర్, గురు పీఠం సేవకులు కుంతాన్ పల్లి సత్యనా రాయణ గౌడ్, మరియు దత్తాత్రేయ భక్తులు సాయిబాబ భక్తులు పెద్ద ఎత్తున జన్మదిన వేడు కల్లోపాల్గొన్నారు.



# మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



**శివంపేట మార్చ్ 5 ( సిరి న్యూస్)** శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మెదక్ జిల్లా కు నూతనంగా విచ్చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శివంపేట మండలానికి, మరియు ఏదుల్లపూర్ గ్రామ అభివృ ద్ధికి, మరియు అంగన్వాడి కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయంపై సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.